ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 29.04.2025 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ తో సమావేశం నిర్వహించారు.
2. మన దేశ భవిష్యత్తు యువజనులపై ఆధారపడి ఉందని, అందువల్ల వారిని సుశిక్షితులను చేయవలసిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
3. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి కలిసి పని చేయాలని ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద జోషి పిలుపునిచ్చారు.
4. పవిత్ర చార్ ధాం యాత్ర రేపు గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలు తెరవడంతో ప్రారంభమౌతుంది.
5. IPL క్రికెట్ లో ఇంకొద్దిసేపటిలో ప్రారంభమయ్యే మ్యాచ్ లో Delhi Capitals Kolkata Knight Riders తో తలపడుతుంది.

PM-MEETING

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ తో సమావేశం నిర్వహించారు. న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. పహల్ గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో జరిగిన ఈ సమావేశం ప్రాముఖ్యత సంతరించుకుంది.

REV. DAY. PM-YUGM

21వ శతాబ్దం అవసరాలు తీర్చేందుకు మన దేశ విద్యా వ్యవస్థను ఆధునికీకరిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విజ్ఞానాన్ని విద్యను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలోని భారత మండపంలో యుగం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ... మోడీ ఈ విషయం చెప్పారు. ప్రభుత్వ అధికారులు విద్యావేత్తలు, పారిశ్రామిక దిగ్గజాలు సృజనాత్మక ఆవిష్కర్తలు ఒకే వేదికపైకి వచ్చిన యుగం సదస్సులో మాట్లాడుతూ ప్రధానమంత్రి మన దేశ భవిష్యత్తు యువజనులపై ఆధారపడి ఉందని, అందువల్ల వారిని సుశిక్షితులను చేయవలసిన అవసరం ఉందని అన్నారు. నూతన విద్యా విధానం దేశంలో పరివర్తనకు చోదక శక్తిగా నిలిచిందని అంటూ ఆయన ప్రతిభ ప్రవృత్తి సాంకేతిక పరిజ్ఞానం త్రిముఖంగా మన దేశ భవిష్యత్తును మార్చివేస్తాయని చెప్పారు.

(S/B-PM MODI )

భారతదేశంలో విశ్వవిద్యాలయాల క్యాంపస్లు చైతన్య కేంద్రాలుగా ఆవిర్భవిస్తున్నాయని, యువజనులు అక్కడ గొప్ప సృజనాత్మక ఆవిష్కారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. అంతర్జాతీయ స్థాయి విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ ఏడాది బడ్జెట్లో ఐఐటీల సీట్ల సంసామర్థ్యాలనులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన

చెప్పారు. ఐఐటీలు అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థల సమన్వయంతో అనేక వైద్య సాంకేతిక పరిజ్ఞాన కోర్సులు ప్రారంభిస్తున్నామని ప్రతి భవిష్య సాంకేతిక పరిజ్ఞాన రంగంలో భారత్ ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలుస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

(S/B- PM MODI)

మేక్ ఏ ఐ ఇన్ ఇండియా అనే దార్శనికతతో ప్రభుత్వం పనిచేస్తుందని సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలోనూ అభివృద్ధిలోనూ మన దేశం ప్రముఖ దేశాల్లో ఒకటని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్ ను దేశ అభివృద్ధి కోసం ప్రారంభించిందని ఆయన చెప్పారు.

(S/B PM Modi)

ఈ సదస్సులో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 2014 ముందు మూడు రీసెర్చ్ పార్కులు ఉండగా, 2014 తర్వాత 6 అదనపు ఆపరేషన్ పార్కులను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా ఈ సదస్సులో మాట్లాడారు.

EVE. JOSHI-WORKSHOP:

గ్రీన్ హైడ్రోజన్ భవిష్యత్తుకి ఇంధనం అని నూతన పునర్వినియోగ ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద జోషి చెప్పారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఈరోజు జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు అనే అంశంపై ఒక వర్క్ షాప్ లో ప్రారంభిస్తూ ఆయన గ్రీన్ హైడ్రోజన్ తయారీకి ఇంజనీరింగ్ కు సంబంధించి ఈ పరిశ్రమలకు కీలకమైన నైపుణ్యాలు ఉన్నాయని, భారత పునర్వినియోగ ఇంధన రంగంలో సాధికారత సాధించేందుకు కొత్త సాంకేతిక పరమైన ఆలోచనలను ఈ

పరిశ్రమలు ఇవ్వగలుగుతాయని ఆయన చెప్పారు. మన దేశానికి గ్రీన్ హైడ్రోజన్ సర్టిఫికేషన్ పథకాన్ని కూడా మంత్రి ఈరోజు ప్రారంభించారు.

(BYTE-PRALHAD JOSHI)

INDIA- US TRADE:

భారత అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చల్లో భాగంగా మన వాణిజ్య శాఖ ప్రతినిధులు అమెరికా వాణిజ్య విభాగం ప్రతినిధులు ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అమెరికాలోని వాషింగ్టన్ లో సమావేశం అయ్యారు. న్యూఢిల్లీలో గత నెల జరిగిన చర్చల అనంతరం ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టారిఫ్, నాన్ టారిఫ్ వ్యవహారాలకు సమర్ధించి ఫలవంతంగా చర్చలు జరిగాయని రెండు పక్షాలు చెప్పాయి.

JAISHANKAR-GREECE:

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఈరోజు గ్రీస్ విదేశాంగ మంత్రి George Gerapetritis తో చర్చలు జరిపారు. పహల్గమ్ ఉగ్రవాద దాడి గురించి వారిద్దరూ మాట్లాడారు. సరిహద్దు ఆవల నుంచి వచ్చే ఉగ్రవాదం పై గ్రీస్ తీసుకున్న గట్టి వైఖరి ఎంతో ప్రశంసనీయమని డాక్టర్ అన్నారు. రెండు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం, రెండు దేశాల మధ్య చిరకాల సంబంధాలను ప్రతిఫలిస్తుంది అని ఆయన చెప్పారు.

EVE. CHAR DHAM YATRA:

మనదేశంలో అత్యంత పవిత్రమైన తీర్ధ యాత్రలలో ఒకటైన చార్ ధామ్ యాత్ర రేపు ఉత్తరాఖండ్లో ప్రారంభమవుతుంది. రేపు అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి ఆలయాల ద్వారాలు తెరవడంతో చార్ ధామ్ తీర్థయాత్ర ప్రారంభమవుతుంది. ఉత్తర కాశి జిల్లాలో ఈ రెండు ఆలయాలు ఉన్నాయి. రుద్ర ప్రయాగ జిల్లాలో ఉన్న కేదార్ నాథ్ ఆలయ ద్వారాలను మే రెండవ తేదీన, చమోలి జిల్లాలో ఉన్న బద్రీనాథ్ ధామ్ ఆలయ ద్వారాలను మే 4వ తేదీన తిరిగి

తెరుస్తారు. వేద మంత్రాలు, పూజల మధ్య గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలను తెరవనున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది చార్ ధామ్ యాత్రకు లక్షలాది మంది భక్తులు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి విదేశాల నుంచి వస్తారు. 2025 చార్ యాత్ర ప్రారంభోత్సవాన్ని ఆకాశవాణి ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఆకాశవాణి ఇంద్రప్రస్థ ఎఫ్ఎం గోల్డ్, ఆరాధన ఛానల్ పైన, న్యూస్ ఆన్ ఎయిర్ యాప్ పైన ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని వినవచ్చు.

RIJIJU- HAJ:

మన దేశం నుంచి హజ్ యాత్ర జరపనున్న లక్ష 22,518 మంది యాత్రికులకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శుభాకాంక్షలు తెలియజేశారు. లక్నో నుంచి 288 మంది యాత్రికలు, హైదరాబాద్ నుంచి 262 మంది యాత్రికులతో మొదటి రెండు విమానాలు ఈరోజు బయలుదేరి వెళ్లాయి. ఎటువంటి సమస్యలు ఇబ్బందులు లేకుండా హజ్ యాత్ర నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రిజీజు చెప్పారు.

DAY-IMD WEATHER:

రానున్న రెండు రోజుల్లో రాజస్థాన్లో నైరుతి ప్రాంతంలో పశ్చిమ హిమాలయ ప్రాంతాల్లో తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ దిశ నుంచి వచ్చే గాలుల కారణంగా తేలికపాటి వర్షం ఉరుములతో కూడిన జల్లులు దేశంలో వాయువ్య ప్రాంతాల్లో పడతాయని భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్కే జనమని తెలియజేశారు. ఒడిస్సా పశ్చిమ బెంగాల్లో గంగా పరివాహక ప్రాంతాలు, ఝార్ఖండ్లో రానున్న రెండు మూడు రోజుల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

BYTE-JENAMANI(GNR MAIL)

DAY IPL:

IPL T20 Cricketలో Delhi Capitals Kolkata Knight Ridersతో న్యూ ఢిల్లీ లోని Arun Jaitley Stadiumలో తలపడుతుంది. 7.30 కి ఈ మ్యాచ్ ప్రారంభమౌతుంది.

EVE. WOMEN'S TRI-NATION CRICKET:

మహిళ క్రికెట్లో త్రికోణపు క్రికెట్ సిరీస్ లో కొలంబోలో జరిగిన మ్యాచ్లో భారత మహిళల జట్టు సౌత్ ఆఫ్రికా ను 15 పరుగుల తేడాతో ఓడించి రెండవ మ్యాచ్లో విజయం సాధించింది దీంతో భారత ఇంతవరకు ఆడిన ఎనిమిది మ్యాచ్లోనూ గెలుపొందింది. త్రికోణపు సిరీస్లో మూడవ దేశం శ్రీలంక.

**PM-MEETING:** Prime Minister Narendra Modi chaired a meeting with Defence Minister Rajnath Singh, and National Security Advisor Ajit Doval at his residence in New Delhi today. CDS Anil Chauhan and Chiefs of three services also attended the meeting. The meeting was held in the wake of the Pahalgam terror attack.

**REV. DAY. PM-YUGM:** Prime Minister Narendra Modi has said that government is modernising the country's education system to meet the needs of the 21st century. He added that Centre is bringing world-class knowledge within every student's reach in the country. Mr. Modi stated this while addressing the YUGM Conclave, a first-of-its-kind strategic conclave convening leaders from government, academia, industry, and innovators at Bharat Mandapam in New Delhi today. He highlighted that a country's future is dependent on its youth, which is why it is crucial to prepare them for India’s bright future.The Prime Minister noted that the New Education Policy is driving transformation in the country. He said, the trinity of Talent, Temperament and Technology will transform India's future.
S/B-PM MODI

Mr Modi said, India's university campuses are emerging as dynamic centres where the Youth is driving breakthrough innovations. He said, 'One Nation One Subscription' scheme is bringing world-class knowledge within every student's reach. The Prime Minister said, in this year's budget, Government has decided to increase the number of seats and capacity at IITs. He said, Several Meditech courses have been started in collaboration with IITs and AIIMS. Mr Modi stressed to complete this journey on time and ensure that India is included in the list of the best in the world for every future technology. S/B- PM MODI

The Prime Minister Narendra Modi said that the government is working on the vision of "Make AI in India" with the objective of making AI work for India. Mr. Modi said India is among the leading countries in the development and adoption of information technology. He added that to further accelerate this growth, the government has launched the India AI Mission. S/B PM Modi

Addressing at the conclave, Union Minister for Education Dharmendra Pradhan said, before 2014, there were only three operational research parks. He said, after 2014 six additional parks have been established and Government is planning to create thirteen more research parks. Union Minister for Science and Technology Dr Jitendra Singh said, 21st century belongs to India. He said, in the last 11 years Narendra Modi Government has given top priority to innovation.

The Conclave aims to catalyze large-scale private investment in India's innovation ecosystem, accelerate research-to-commercialization pipelines in frontier tech; strengthen academia-industry-government partnerships and foster a national innovation alignment toward Viksit Bharat@2047.

**EVE. JOSHI-WORKSHOP:** Union Minister of New and Renewable Energy Pralhad Joshi has said that green hydrogen is the fuel of the future and urged, the Micro, Small and Medium Enterprises to collaborate for technology development in the production of Green Hydrogen. Inaugurating a workshop on National Green Hydrogen Mission opportunities for MSMEs in New Delhi today, Mr Joshi said, MSMEs have the strength to provide critical support for manufacturing, engineering and come up with new technological ideas that can empower India towards renewable energy. At the event, the Minister also launched the green hydrogen certification scheme of India. He said, this certification scheme will ensure the production of green hydrogen in the country. Mr Joshi said that India has signed an agreement with Japan for four lakh 12 thousand tonnes of green hydrogen derivatives. He added that the Ministry aims to increase it to five lakh metric tonnes by 2030. BYTE-PRALHAD JOSHI

**INDIA- US TRADE:** As part of ongoing discussions on the India-U.S. Bilateral Trade Agreement, representatives from India's Department of Commerce and the Office of the U.S. Trade Representative met in Washington, D.C., from the 23rd to the 25th of this month. This follows earlier bilateral discussions held last month in New Delhi. The Ministry of Commerce and Industry stated that during the meetings, the teams held fruitful discussions on a wide range of subjects, covering both tariff and non-tariff matters. It added that the teams discussed the pathway for concluding the first tranche of the mutually beneficial, multi-sector Bilateral Trade Agreement by the fall of 2025, including opportunities for early mutual wins. While productive sectoral expert-level engagements have taken place virtually, in-person sectoral engagements are planned from the end of May. These productive discussions are part of ongoing bilateral efforts, in line with the Leaders' Statement of February 2025, to enhance and expand India-U.S. economic ties and supply chain integration through the Bilateral Trade Agreement.